తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్ బహూకరణ



తిరుపతిటౌన్, జూన్21 ప్రభాతవార్త: మహిళలు ఎదుర్కొనే నెలసరి సమస్యలు పరిష్కారానికి శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్ చక్కటి చేయూత నిస్తుందని తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఇన్‌చార్జి పర్యవేక్షకులు డాక్టర్ భారతి అన్నారు. ప్రసూతి ఆసుపత్రికి గురువారం రుయా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినబాబు కోరిక మేరకు మెడికో అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ లావణ్య శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నెలసరి మూడు రోజులలో ఎన్నో సమస్యలకు లోనవుతున్నారని చెప్పారు. ఆర్థికంగా లేకపోవడం వలనో అవగాహన లోపంతోనో ఇప్పటికీ ఆ మూడు రోజులూ పాత సాంప్రదాయ పద్ధతులు అవలంభిస్తున్నారు. ఆ పద్ధతుల వలన గర్భకోశ వ్యాధులకు గురి అవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుతుక్రమంలో ఉపయోగించడానికి మార్కెట్లో ఎన్నో రకాల నాప్‌కిన్స్ అందుబాటులో ఉన్నాయని అయినా ఎక్కువ మంది వాటిని వాడేందుకు ముందుకు రాలేకపోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినబాబు మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రిలో సుమారు 350 మంది ప్రతిరోజు ఇన్‌పేషెంట్లుగాను, ఎంతో మంది అవుట్ పేషెంట్లుగాను చికిత్స పొందుతున్నారని, ప్రతి రోజు 60కి పైగా ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. వీరిలో మందులతోపాటు నాప్‌కిన్స్‌కు డబ్బులు వెచ్చించలేని వారు ఎంతో మంది ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూరప్ దేశం గోమేల్‌స్టేట్ మెడికల్ యూనివర్సిటీ వైస్ డీన్ ఇవార్ పౌల్, ఎస్వీ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి, పి.ఆర్.ఓ.కిరణ్, రుయా ఆర్.ఎం.ఓ డాక్టర్ శ్రీహరి, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్లు ఫాహిమ్, హరిత, జగిలగోపి, హేమాద్రి, జితేంద్ర, అశోక్ పాల్గొన్నారు.

**Page No:- 8, Date: 22/06/2018, Friday**
**Chittoor Edition**